క్లుప్తంగా

ఎన్నికల కోడ్ ఉల్లంఘన.. కేసు నమోదు

నర్సింహులపేట: మండలంలోని రూప్లాతండా సర్పంచ్ భర్త గుగులోతు లక్ష్మణ్‌పై ఎన్నికల ఉల్లంఘన కేసు నమోదు అయినట్లు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. మండలంలోని రూప్లా తండా సర్పంచ్ లక్ష్మీ భర్త లక్ష్మణ్ శుక్రవారం ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తు తండాల్లో కేసీఆర్‌కు(బీఆర్‌ఎస్‌కు) సంబంధించిన కరపత్రాల పంపిణీపై ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి బానోతు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

పలువురి బైండోవర్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసులు నమోదై ఉన్న 25 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని టౌన్ సీఐ వై.సతీష్ శుక్రవారం తెలిపాడు.

దంతాలపల్లి: మండల కేంద్రంలో ముగ్గురు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు శుక్రవారం ఎస్సై రమేష్‌బాబు తెలిపాడు. మండలంలోని దొనకొండ గ్రామానికి చెందిన ఇద్దరు బీఆర్‌ఎస్ నాయకులు, ఒక కాంగ్రెస్ నాయకుడిని తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు పేర్కొన్నాడు.

మద్యం పట్టివేత

డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం గ్రామంలో బఖూమా నాగమ్మ నిర్వహిస్తున్న బెల్టు షాపులో రూ.18,800 విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఝాన్సీ శుక్రవారం తెలిపారు.

కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన రైతు జంగిలి రాజయ్యకు సంబంధించిన ఎకరం పావు మిరప తోటపై గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు కొట్టారని బాధిత రైతు రూరల్ పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశాడని రూరల్ ఎస్సై బి.రాం చరణ్ శుక్రవారం తెలిపాడు. గడ్డి మందు కొట్టగా మొక్కలు చనిపోయి నాలుగు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

ప్రత్యేక నమోదు డ్రైవ్

దంతాలపల్లి: ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ చదివే వారి కోసం ఈనెల 16 నుంచి 30వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక నమోదు నిర్వహించనునట్లు స్కూల్ కోఆర్డినేటర్ వేణుమాధవరెడ్డి శుక్రవారం తెలిపాడు.

రైతుల కష్టాలను తీర్చిన సీఎం కేసీఆర్


ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన శంకర్‌నాయక్


రెడ్యాలలో రోడ్ షోలో మాట్లాడుతున్న శంకర్ నాయక్

- మంత్రి సత్యవతి రాథోడ్
- ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ తరఫున ప్రచారం

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పోయిందనుకున్న దరిద్రం మళ్లీ నెత్తిన పెట్టుకున్నట్టే అని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ తరఫున మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలు ఓటు వేసే ముందు మనసు పెట్టి ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని, అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా అన్న విధంగా కాంగ్రెస్ పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ ప్రజలను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్న కేసీఆర్ పాలనకావాల్నా లేక ప్రజలను ఇబ్బంది పెట్టే ఢిల్లీ కాంగ్రెస్, బీజేపీ పాలన కావాలో ప్రజలే ఆలోచించి కారు గుర్తుకు ఓటియ్యాలని కోరారు. మహబూబాబాద్ మండలంలోని సికింద్రాబాద్ తండా, రెడ్యాల, గడ్డిగూడెం, నడివాడ, లక్ష్మీపురం తండా, లక్ష్మీపురం (బి), కొమ్ముగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే చెత్తకుప్పలో వేసినట్టే అని, కాంగ్రెస్ దౌర్జన్యాలను తెలంగాణ మరిచిపోదన్నారు. కాంగ్రెస్ పాలనలో మహబూబాబాద్‌లో తట్టెడు మన్ను పోయలేదని, గట్లాంటోళ్ల గ్యారెంటీల పేర్లతో దగా చేయాలనుకుంటున్నారని తెలిపారు. సేద్యానికి మూడు గంటల కరెంటుచాలని, రైతుబంధు వృథా అన్నోళ్ల కుట్రలను తిప్పికొట్టేందుకు కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కేఎస్‌ఎన్.రెడ్డి, ఎంపీపీ భూక్య మౌనిక, జెడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్, మండల కార్యదర్శి నర్సింగ వెంకన్న, ఏఎంసీ డైరెక్టర్ ధరావత్ బాలు, పీఏసీఎస్ డైరెక్టర్లు నర్సింగ రాఘవులు, తాడూరి కృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పనితీరు మెరుగుపర్చుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపర్చుకొని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ పూల్ చంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈదుల పూసపల్లి ప్రభుత్వ పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశానికి ఎంఈఓ పూల్ చంద్ హాజరై మాట్లాడుతూ.. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు నిర్వహణ, అభ్యాసన ఫలితాలు బోధన ప్రక్రియ పద్ధతులు మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వీరయ్య, సెక్రటరీ గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న ఎంఈఓ పూల్ చంద్

ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు

నెల్లికుదురు: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సకల సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ గుగులోతు రాము కోరారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న రాగి జావ ప్యాకెట్లను వివిధ పాఠశాల హెచ్ఎంలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజాన్, సంజీవరావు, కోఆర్డినేటర్ సుధాకర్, సీఆర్‌పీ రవి పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి కృషి

డోర్నకల్: గిరిజనాభివృద్ధికి సీఎం కేసీఆర్ విశేష కృషి చేశారని ఎంపీ మాలోత్ కవిత తెలిపారు. మండలంలోని బోరింగ్‌తండా, చిమ్నాతండా, పాతదుబ్బతండాలలో శుక్రవారం ఎంపీ పర్యటించి డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్‌ఎస్ నాయకులంతా కలిసికట్టుగా సమన్వయంతో ప్రచారం చేయాలని అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ పేర్కొన్నారు. స్థానిక పాతడోర్నకల్‌లో మున్సిపాలిటి పరిధి ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులతో సమీక్ష జరిపారు. విభేదాలు వీడి ప్రణాళిక ప్రకారం ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించి అధిక మెజారిటీ సాధించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు


మహబూబాబాద్ రూరల్: మహాగాయత్రి ఆలయంలో భక్తుల పూజలు


డోర్నకల్: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు


బయ్యారం: కొత్తపేట-గంధంపల్లిలో..

సాక్షి నెట్‌వర్క్: కార్తీక మాసంలో వచ్చే చవితిని పురస్కరించుకుని భక్తులు నాగుల చవితి వేడుకలు భక్తులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాగేంద్రస్వామి ఆలయాలు, శివాలయాల్లో పూజలు చేసిన భక్తులు పుట్టల్లో పాలు పోసి భక్తిని చాటుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఏర్పాట్లు చేశారు.

108 వాహనం తనిఖీ

డోర్నకల్: స్థానిక రైల్వేస్టేషన్ సెంటర్ వద్ద 108 వాహనాన్ని మహబూబాబాద్ ఈఎంఈ మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని పరికరాలు, రికార్డులను పరిశీలించారు. ఆపత్కర పరిస్థితులలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.

అమరుల ఆత్మగౌరవం తాకట్టు పెట్టారు


గూడూరు: గుండెంగలో ప్రచారంలో మాట్లాడుతున్న మురళీనాయక్


నెల్లికుదురు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న మురళీనాయక్

గూడూరు: తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోపోగా.. అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్ వారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ ఆరోపించారు. ప్రజలు అయనను ఇంటికి సాగనంపేందుకు సిద్ధమైనారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని గుండెంగ, తేజావత్‌రాంసింగ్‌తండ, మధనాపురం, గాజులగట్టు, అయోధ్యపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని మోసం చేసిన సీఎం కేసీఆర్ తెలంగాణను ఆంధ్రా వాళ్లతో కమీషన్లకు కక్కుర్తిపడి అమ్ముకున్నారన్నారు. దోపిడీకి పాల్పడుతున్న బీఆర్‌ఎస్ పార్టీని తెలంగాణలో బొందపెట్టేందుకు ప్రజలు, అమరవీరుల కుటుంబాలు శపథానికి పూనుకున్నాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న కేసీఆర్, తెలంగాణ కోసం ప్రాణాలు ఇచ్చిన కుటుంబానికి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. అందుకు ఉదాహరణ గుండెంగకు చెందిన అమరవీరుడు సునీల్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గన్యచక్రుతండాకు చేరుకున్న మురళీనాయక్ ప్రచార రథానికి ఎదురుగా వెళ్లిన తండావాసులు కాంగ్రెస్ ఏం ఇచ్చిందని అడిగారు. దీంతో మురళీ నాయక్ వారితో మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ అని తెలియని మీకు కాంగ్రెస్ గురించి చెప్పడం దండగా అని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కార్యక్రమంలో నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, చిట్టి వెంకన్న, బొల్లికొండ మధుగౌడ్, ఎడ్ల నరేష్‌రెడ్డి, హెచ్ శివ, లింగాల సుధీర్‌రెడ్డి, శంకర్‌నాయక్, బీరం శ్రీపాల్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, ఎలమందల శ్రీనివాస్, సర్పంచ్‌లు రవిసింగ్ రాథోడ్, మంగీలాల్, వసంత, ఎలికట్టె వెంకన్నగౌడ్, గోపగాని మహేందర్‌గౌడ్, కంకటి ముక్తీశ్వర్‌గౌడ్, పూజారి శంకర్‌గౌడ్, కంకటి ఉప్పలయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలి

మహబూబాబాద్ రూరల్: ప్రజాసంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ భూక్య ఉమా అన్నారు. సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ హస్తం గుర్తు గెలుపు కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 21, 22, 23, 24, 25 వార్డుల పరిధిలో శుక్రవారం భూక్య ఉమా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ క్యాంప్ ఆఫీస్ నుంచి కంకర బోర్డు, రామకృష్ణ స్కూల్ నుంచి సమైక్య కళాశాల, ఇందిరా గ్రౌండ్, కొండపల్లి గోపాల్‌రావు నగర్, బాబా గుట్ట కాలనీ, ఎన్జీఓ కాలనీ, నాల్గో తరగతి ఉద్యోగుల కాలనీ, మిల్లీ కాలనీ, భద్రన్న కాలనీ, లెనిన్ నగర్, నర్సింహనగర్, వడ్డెర కాలనీ, ఇందిరా నగర్, యాదవ నగర్, తీగల సత్యనారాయణ నగర్, ధర్మన్న కాలనీ, జవహర్ నగర్, నందమూరి నగర్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. భూక్య మురళీనాయక్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు అంజయ్య, నాయకులు వెంకన్న, వీరేందర్, ఆసిఫ్, పద్మబాయి, జహీర్, జియా, ఖాజాపాషా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించాలి

మహబూబాబాద్ అర్బన్: మానుకోట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య మురళీనాయక్‌ను గెలిపించాలని ఐదో వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని అనంతారంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో డిసెంబర్ 3న ఫలితాలు సాధించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేసిన తర్వాత ముందుగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కార్డుల మీద తొలి సంతకంతో అమలు చేస్తారన్నారు. మహాలక్ష్మితో రూ.2500, గ్యాస్ రూ.500, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. రైతుభరోసా ప్రతి ఏటా కౌలు రైతులకు రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, గృహ జ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం ఇస్తుందన్నారు. యువ వికాసం విద్యార్థులకు రూ. 5లక్షలలు, విద్యా భరోసా కార్డు, రాజీవ్ ఆరోగ్య బీమా రూ.10లక్షలు తెలంగాణ ప్రజలకు గ్యారంటీ పథకాలు అందిస్తుందన్నారు. మురళీనాయక్‌ను గెలిపించి, మానుకోట అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో బత్తుల యాకబ్రం, గార్లపాటి శ్రీను, కృష్ణ, బండోజు ఉపేందర్, అజ్మీర వీరు, రవిచ మురళీ, సీతారాములు, జనార్దన్, మహేష్, సత్యం, రామనాథం పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్: మురళీనాయక్ తరఫున ప్రచారం చేస్తున్న భూక్య ఉమా

కాంగ్రెస్‌లో చేరిక

నెల్లికుదురు: మండలంలోని మేచరాజుపల్లి సర్పంచ్ లక్ష్మి దేవేందర్‌రావు ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జంగ వంశీ యాదవ్ శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ నాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అభివృద్ధి చేశా.. చేయాల్సినవి ఉన్నాయి


పాలకుర్తి : వావిలాలలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు


రాయపర్తి: మంత్రితో ముదిరాజ్ కులస్తులు

- బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు

పాలకుర్తి : నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పనులు చేశానని.. ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం వావిలాల, మల్లంపల్లి, కొండాపురం, దర్దేపల్లి, ముత్తారం, వల్మిడి, మంచుప్పుల, చెన్నూరు. విస్నూరు, విష్ణుపురి కాలనీ, తీగారం, లక్ష్మీనారాయణపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. సభలో మంత్రి ఎర్రబెల్లితో పాటు ఆయన సతీమణి ఉషాదేవి పాల్గొని మాట్లాడారు. తాగు, వ్యవసాయానికి సాగునీరు, 24 గంటలు విద్యుత్, రోడ్లు, పాఠశాలలకు నిధులు, వల్మిడి, బమ్మెర, పాలకుర్తిలో నిధులు మంజూరు చేసి కవులు, కళాకారుల నిలయాలుగా మార్చామని తెలిపారు.

ప్రజా సమస్యలను పరిష్కరించారు

ప్రజా సమస్యలను పరిష్కరించాలని చేసిన వినతి మేరకు ఎన్నో పనులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారని నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు తిరుపతిరెడ్డి అన్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేని వారికి మేము అభివృద్ధి చేస్తాం అంటే నమ్మే పరిస్థితి ఉండకూడదని అన్నారు.

మేలు జరిగే పనులను అర్థం చేసుకోవాలి

నియోజకవర్గంలో మంత్రి దయన్న ఎన్నో అభివృద్ధి పనులు చేశాడని ఉషాదయాకర్‌రావు అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఎన్నో సమస్యలు పరిష్కరించిన దయన్నకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి

తొర్రూరు రూరల్: బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఆర్యోశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు కోరారు. శుక్రవారం మండలంలోని ఫత్తేపురం, కంఠాయపాలెం గ్రామాల్లో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. సమావేశాల్లో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సీతారాములు, ప్రమోద్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


తొర్రూరు రూరల్ : ఫత్తేపురంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్‌రావు

సభను విజయవంతం చేయాలి

ఈనెల 20న తొర్రూరులో నిర్వహించనున్న ముదిరాజ్‌ల ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ కర్నకల్ భిక్షపతి, కొత్తూరు రమేష్, బికుడు రాములు పిలుపునిచ్చారు.

మంత్రి ఎర్రబెల్లికి ముదిరాజ్‌ల మద్దతు

రాయపర్తి : బీఆర్‌ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మండలంలోని మైలారం గ్రామ ముదిరాజ్ కులస్తులు తెలిపారు. శుక్రవారం గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు మంత్రిని కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, ఉపసర్పంచ్ బాధ సారయ్య, ముదిరాజ్ కులస్తులతోపాటు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.


పాలకుర్తి: మాట్లాడుతున్న ఎర్రబెల్లి ఉషాదేవి

ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

దేవరుప్పుల : పాలకుర్తి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో ఏల సోమసుందర్ ఆధ్వర్యంలో దేవరుప్పులకు చెందిన ఎస్సీ ఉపకులానికి చెందిన నాగిళ్ల రాములు తదితరులతో కలిపి 30 మంది బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ జోగు సోమనర్సయ్య, పాల్గొన్నారు.

ప్రజాసేవకుడు దయన్నకు పట్టం కట్టండి

నిరంతరం ప్రజాసమస్యలపై స్పందించే ప్రజాసేవకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మరోసారి పట్టం కట్టాలని ఓయూ జేఏసీ, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు వడ్డె ఎల్లన్న, వేల్పుకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యాలయంలో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నలభై ఏళ్ల పైచిలుకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహిస్తూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి పాటుపడిన దయన్నకు ప్రజాదరణ కొదవలేదన్నారు. కాలంచెల్లిన పార్టీల మోసపూరిత విధానాలకు పాలకుర్తి ప్రజలు మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్‌వీ, జాక్ రాష్ట్ర నాయకులు బి. సుధీర్‌కుమార్, హరినాథ్, అందె రవి, రామకృష్ణ, యాకూబ్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

కురవి: ఉద్యోగులకు బదిలీలు సహజమని చింతపల్లి హైస్కూల్ హెచ్ఎం బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం సీరోలు మండలం చింతపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఆ స్కూల్ నుంచి హెచ్ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్, కొత్తూరు(సీ) ప్రాథమిక పాఠశాల నుంచి గుగులోత్ కిషన్‌నాయక్ బదిలీపై వెళ్లారు. ఈ మేరకు వారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు వెంకన్న, నిరంజన్, యాకూబ్, ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, సురేష్, తాతారావు పాల్గొన్నారు.

గిరిజనేతరులకు పోడు హక్కు పత్రాలు


కొత్తగూడ: మాట్లాడుతున్న మంత్రి సత్యవతి


పొలం గట్టుపై అల్పాహారం తింటున్న నాగజ్యోతి


ములుగు: పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

- మంత్రి సత్యవతి రాథోడ్

కొత్తగూడ: గిరిజనేతరులకు పోడు హక్కు పత్రాలు ఇవ్వడంతో పాటు రైతుబంధు, రైతు భీమా వర్తింపజేస్తామని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన ప్రచారంలో ఆమె మాట్లాడారు. ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని గెలిపిస్తే కొత్తగూడ, గంగారం మండలాల అభివృద్ధిని తన బాధ్యతగా తీసుకుంటానని అన్నారు. రెండు మండలాల భూములకు రెండు పంటలు పండే విధంగా పాకాల రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి, రాష్ట్ర రెడ్‌కో చైర్మన్ సతీష్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్‌నాయక్, ధరంసింగ్ నాయక్, వేణు, నెహ్రూ పాల్గొన్నారు.

పొలం గట్లపై అల్పాహారం

మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి సమయభావం దృష్ట్యా పొలం గట్లపై అల్పాహారం చేశారు. శుక్రవారం మండలంలో గ్రామాల్లో ప్రచారం నిమిత్తం వచ్చిన నాగజ్యోతి గుడంపల్లి పొలం గట్లపై సాదాసీదాగా అల్పాహారం స్వీకరించారు.

ఏటూరునాగారం: కేసీఆర్ పథకాలు అందరికి భరోసా అని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 5వ, 15వ వార్డుల్లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆదేశాల మేరకు బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు.

ములుగు: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలవాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలోని నాగులమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సురేష్, రాహుల్, రాజు, రవీందర్, వెంకటేష్, రమేష్, సాయి, రాజు, శ్రీనివాస్, యశ్వంత్ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలిపించాలని కోరుతూ మండలంలోని కొండపర్తి గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు సాంబయ్య, నాయకులు ఈసం సాంబయ్య, నాగేశ్వర్‌రావు, రామయ్య, సల్లూరి లక్ష్మణ్, మంతెన శ్రీనివాస్, మనోజ్‌రెడ్డి, పురుషోత్తం సాంబయ్య, సంతోష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెద్దవంగర: రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీసీ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బీసీ తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వీఓ సంధ్య, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, రైతులు దేవేందర్, రమేష్, వెల్మా పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

బయ్యారం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ఎంపీపీ మౌనిక అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు శాఖల పనితీరుపై సమీక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేశ్, తహసీల్దార్ ఇమాన్యుయల్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి విజేతలకు అభినందనలు

నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న బానోత్ ఆనంద్, బొల్లికొండ ధనుష్‌లు ఎన్టీపీసీ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పెయింటింగ్(చిత్రలేఖనం) పోటీల్లో గెలుపొందారు. డిసెంబర్‌లో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పెయింటింగ్ పోటీలకు ఆనంద్ పాల్గొంటాడని హెచ్ఎం ఎన్.స్వప్న తెలిపారు.

యశస్విని రెడ్డి ప్రచారం

తొర్రూరు రూరల్: మండలంలోని వెంకటాపురం, అరిపిరాల, అమర్‌సింగ్, దుబ్బ, కేవుల తండాల్లో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు.